

# హాశ్చర్యం కథ

యఱ్ఱంశెట్టి శాయి

ప్రభాకర్రావుకి మళ్ళీ కోపమొచ్చింది సీతమీద. ఈ సంగతి తెలీక సీత ఇంకా అతగాణ్ణి హేళన ఎగతాళి పట్టించేస్తూ ఉప్పెనలా నవ్వేస్తోంది. 'హ' అనబోయి పొరపాటున 'ఛీ' అన్నాడు ప్రభాకర్రావు లేచి నుంచుని. అతనాలూకూ కోపం అవధులు దాటేసి ఇంకొంచెం పైకిపోయి కూచుని కిందకు తొంగి చూసింది.

'హు! ఇవాళ్టినుంచీ నువ్ నా పెళ్ళానివీ కాదు. నేన్నీ మొగుణ్ణీకాదు...' అందామనుకొన్నాడు. అనబోయి కూడా అందులో ఏమయినా గ్రామర్ మిస్టేకుండేమోనని అనకుండా ఊరుకొండిపోయాడు.

'లేపోతే ఏమిటండీ! సైడ్‌లాక్స్ పెంచేసి, నారో పాంట్లేసుకోవే సరిపోయిందా?...' అంది సీత మళ్ళీ.

'ఐసీ..' అన్నాడు కోపాన్ని ఆపుకొంటున్నట్టు నటిస్తూ.

'అవున్దారా! వేషభాషలతోపాటు మి గుండె వైశాల్యంకూడా పెరగాలి మరి...' ప్రభాకర్రావుకి ఏమనాలో తెలీక వేడిగా కాలిపోయాడు. అతనివేడి చూసి సీత బోలెడు ముచ్చట పడిపోయింది, అదే పైకంది కూడానూ.

'ఎలాగూ మండిపోతున్నారుగదా నామీద ...మంట ఊరికే పోవడమెందుకూ?... వంట కానిచ్చేస్తాను...'

'బి ఇన్ లిమిట్స్ సీతా! ప్రతిదానికీ హద్దులుంటాయి...' అన్నాడు ప్రభాకర్రావు కోపాన్ని హద్దుల్లో పెడుతూ.

'అక్కన్న! అలా అన్జెప్పి బోర్డుంది లకడీకాపూల్ దగ్గర...హద్దులు మీరినవారు శిక్షింపబడుదురూ, అవటాని...'

'షటప్...'

'ఏమో మరి...ఈ ముక్కొక్కడా వ్రాసి లేదు...'

మళ్లీ నవ్వేస్తూ నాలిక బయటపెట్టి వెక్కిరించింది సీత. అసలు ప్రభాకర్రావు దెబ్బ తినేదే ఆనవ్వుదగ్గర ఆనవ్వుమూలానే.

1) పెళ్లి చూపుల్లో సీతన్నాసి 'ఈ పిల్లే కావాల'ని పట్టుబట్టాడు.

2) ఆ నవ్వు మూలానే సీత వాళ్ళ ఫాదర్ ఇస్తానన్న కట్నం ఎగ్గొట్టినా నోర్మూసుకొని ఊరుకొండిపోయాడు.

3) మళ్ళీ ఆ నవ్వుమూలానే సీత తన నెన్నిసార్లు ఏగతాళి పట్టించినా దారుణంగా సహించేస్తూ వచ్చాడు.

అంచేత ఇప్పుడూ ఆ నవ్వున్నాసి కిటికీ తెరచి కోపాన్ని బయటకు విసిరేసి ముంగమూతి పెట్టి వెనక్కు తిరిగాడు.

'ముంగమూతి అలిగిన ఆడ వాళ్ళు పెట్టా రని కథల్లో రాస్తూంటారు. మరి మీరు పెట్టారేమిటి?' అంది సీత.

'ప్లీజ్!...హద్దులు' అన్నాడు ప్రభా కర్రావ్ దీనంగా.

సీతది పోలేదు జాలిగుండె. అంచేత ప్రభాకర్రావునిమాసి తెగ జాలిపడిపోయిందిం.

'అది కాదండీ! లేపోతే ఇందులో తప్పేమిటో చెప్పండి. నా చెల్లెలేం ఒక డితో కాదసి నలుగురితో తిరుగుతోందా? సినిమాల్లోలా బట్టలూడ దీసుకొని డాన్స్ చేస్తోందా? మన ఎదురింటావిడలా మీరు


'డాక్టరు కబుర్లు'

రచన

డాక్టరు

కె. వెంకటేశ్వరరావు

ప్రతి వారం

ఆంధ్రపత్రిక

దినపత్రిక

సారస్వతానుబంధంలో


# హాస్య కథ

కనబడినప్పుడల్లా పైట జార విడు స్తోందా? ... ఏం తప్పు చేసిందండీ?'

'టట్...టట్' అన్నాడు ప్రభాకర్రావు.

ఆ సమయంలో సీత ఎదురింటావిడ సంగతి ఎత్తటం ఏ మాత్రం నచ్చలేదతనికి,

'చూడు సీతా!' అన్నాడతను.

సీత అతనివంక చూసింది.

'ఊహూ! నిజంగా చూడనవసరం లేదు. డైలాగు మొదలెడతానికి వాడుకొన్న పదం అది. అంచేత నాక్కొన్ని ప్రిన్సిపుల్స్ ఉన్నాయి. అలాగే కొన్ని నమ్మ కాలూ పట్టింపులూ ఉన్నాయి. పెద్దాళ్ళని కాదని మరో కులంవాడితో లేచిపోయిన ఏ ఆడకూతుర్నీ నేను హర్షించను. అది నీ చెల్లయినా నా చెల్లయినా సరే. అలాంటి వాళ్ళతో మాట్లాడ్డం కూడా నా కసహ్యం!'

'అంతేనా?' అంది సీత.

'అంతే' అన్నాడు ప్రభాకరం.

'ఓకే!' అంది సీత ఉక్రోషంగా.

'అవును! ఓకే!' అన్నాడు ప్రభాకరం; అని కాసేపాగి 'అంతేకాదు!' అన్నాడు మళ్ళీ.

'మళ్లీ ఇంకా ఏమిటి?' అంది సీత విరాగ్గా.

'మీ చెల్లాయ్‌వాళ్ళు మనింటికి రాగూ డదు. మనం— అంటే మనిద్దరిలో ఎవ్వ రయినా సరే— వాళ్ళింటికి పోగూడదు ... తెల్సిందా?'

'తెల్సింది!' అంది సీత తెలీనట్టు మొఖం పెట్టి.

'ఇంకో విషయం' అన్నాడు ప్రభాక ర్రావు కాసేపాగి.

'మొత్తం ఎన్ని ఉన్నయ్యా?' అడి గింది సీత.

'ఇదే లాస్ట్. రేపాదివారం మా ఆఫీసరు గారు భోజనాని కొస్తున్నారు. ఆయన కొత్తగా ట్రాన్స్‌ఫరై వచ్చారు. అంచేత ఆయన్ని భార్యతోసహా డిన్నర్‌కి రమ్మని చెప్పాను. ఓకే అన్నారు. ఇప్పటినుంచే ఏరెంజ్‌మెంట్స్ చేసుకోవాలి నువ్వు...'

'సరే సరే సరే!' అంది సీత.

అనక ప్రభాకర్రావు భోజనంచేసి అటు ఆఫీసుకెళ్ళగానే ఇటు సీత చెల్లెలు రిక్షా మీద అతనింటికి చక్కా వచ్చేసింది.

'ఏమంటున్నారే బావగారు?' అంది కుర్చీలో కూలబడి.

'దేన్ని గురించి?' అంది సీత ఏమీ తెలీనట్టు.

'అదే మేము లేచిపోయిన దారుణం గురించి!'

'ఓహ్ అదా! చాలా ఇదయిపోయారు. ఒళ్ళుముళ్ళు ముందే చెప్తే సరోజకి రిజిష్టర్ మారేజేం ఖర్మం? నేనే చేసే వాణ్ణికదా నా యింట్లో! అత్తయ్య మావయ్యలను కూడా ఏలాగోలా ఒప్పించేసే వాణ్ణి. అంటూ ఎంత బాధపడ్డారని?... కాసేపు ఏడ్చారు కూడనూ!'

'ఏడుపా?' ఆశ్చర్యంగా అడిగింది సరోజ.

'అవును! ఏడువంటే ఏడుపుకాదనుకో! ఏడ్చినంతపని...'

'వెరీగుడ్! బావగారి హృదయం ఇన్ని మైళ్ళ వైశాల్యం ఉందని నేనెప్పుడూ అనుకోలేదు. ఇదంతా ఆయన సొంతమేనా? నువ్వేమయినా పెంచావా?'

'అయ్యోఖర్మ! మన ఆడమూకకి అంతేసి వైశాల్యాలు ఎక్కడివే తల్లీ... మార్కెట్లో సరోజ కనబడ్డప్పుడు వాళ్ళిద్ద రినీ మనింటికి ఎందుకు పిలవలేదంటూ నిన్నంతా ఆఫీసుకి సెలవుపెట్టి కేకలేశారు నామీద...ఏమయినాసరే రేపాదివారం రాత్రికి మీ ఇద్దరినీ డిన్నర్‌కి పిలవమని మరీమరీ చెప్పారు. తనే మీ ఇంటికొచ్చి చెప్దామను కొన్నారుగానీ — ఎందుకనో కుదరదంట... ఎందుకనబ్బా?...'

'బహుశా ఆఫీసుపని అయుంటుంది...'

'ఆ! కరెక్ట్! ఇలాంటప్పుడు దాన్నేగా మనం అడ్డంపెట్టుకొనేది!...'

'నువ్వు ఛలేదానివేనే! బావగారు రారా లేమిటి? మాకలాంటి పిచ్చి పట్టింపు లేమీ లేవు...తప్పకుండా వచ్చేస్తాం...'

'మర్చిపోయేరు సుమా! అసలే కొత్త వ్యవహారంపిది. ఏది పగలో ఏదిరాత్రో కూడా గుర్తుండి చావదు మీలాంటివాళ్ళకు...' నవ్వుతూ అంది సీత.

'పోవే! రెండర్థాల జోకులూ నువ్వునూ!' సిగ్గుపడుతూ అంది సరోజ. సరోజ అటు వెళ్ళగానే సీత నవ్వేలాని ఇంగ్లీష్ పాడుకొంటూ ఇల్లంతా తిరిగే

సింది. పాట పూర్తి కాకుండానే ప్రభాకర్రావు గుర్తొచ్చేసరికి అద్దంముందు నిల బడి రెణ్ణిమిషాలు ఉప్పెనలా నవ్వేసింది.

ఆ రాత్రి మర్నాడుకూడా సీత సరోజ గురించి ఏమి మాట్లాడక పోయేసరికి ప్రభాకర్రావుకి భయం వేసింది. తనమీదే మళ్ళీనా కుట్రచేస్తుందేమోనని.

'సాయంత్రం పెందలాడే రద్దురూ!' అంది శనివారంనాడు.

'ఎందుకు?' అన్నాడు ప్రభాకర్రావు అనుమానంగా.

'దాగుడ మూతలాడదామని!'

ప్రభాకర్రావు ఉడికిపోయాడు.

'నీకు వేళాకోళం మరి ఎక్కువై పోయింది. డాక్టరుకి చూపిస్తానుండు!'

'ఛస్తే వప్పుకోను! మొన్నేమో నీకు పొగరెక్కువయిందన్నారు. ఇవాళేమో వేళా కోళం ఎక్కువయిందంటున్నారు...అస్సల్సంగ తేమిటో చెప్పండి!'

'చూడమ్మాయ్! ... నీ వరసేం బాగుండలేదు...'

'వరసకేం రోగం? నీ మావయ్య కూతుర్నేగా! కాపోతే దూరం చుట్టరికం...'

'ఇంతకూ అస్సల్సంగతేమిటో చెప్ప నంటావ్?'

'ఎందుకు చెప్పనూ! సాయంత్రం మనం మార్కెట్ కెళ్ళాలి!'

'ఎందుకు?'

'బట్టలు కొనాలి...'

'ఎవరి పుట్టింరోజు రేపు?'

'పుట్టింరోజు కాదు. రేపు మీ ఆఫీసరు గారి భార్య వస్తుందిగదా! వాళ్ళకూ కొత్తగా పెళ్ళయిందంటున్నారు. అంచేత ఆ అమ్మాయికి పసుపూ కుంకం పెట్టాలి...'

'మరి పసుపూ కుంకం కొనక బట్ట లెందుకూ?'

'మీరు పేకాట ఊరికే ఆడక డబ్బులో ఆడతారెందుకూ?'

'ఇంతేనంటావ్!' అన్నాడు ప్రభాక ర్రావ్ సీరియస్‌గా.

'అవును! ఇదీ అంతే!'

'సరే!' అన్నాడు క్షణంజూసుకొని బుర్ర గోకుతూ.

ఆ సాయంత్రం ఇద్దరూ ఆటో రిక్షాలో సుల్తాన్‌బజారెళ్ళారు.

మూంచి రెండు జాకెట్‌గుడ్డలు కట్ చేయించింది సీత. రెండెందుకూ అనబోయి




ఆంధ్రకేసరి దివ్యస్మృతికి ఎమెస్కో జోహారు
ప్రకాశం శతజయంతి మహోత్సవ సందర్భంలో
ఎమెస్కో సమర్పణ
టంగుటూరి ప్రకాశంపంతులుగారి
'నా జీవితయాత్ర'
(ప్రథమ, ద్వితీయ, తృతీయ ఖండాలు)
అనుబంధంగా శ్రీ తెన్నేటి విశ్వనాథం గారు
రచించిన చతుర్థ ఖండం - పరిశిష్ట కథ
మొత్తం 4 సుందరమైన పాకెట్ సైజు సంపుటాలు
భారత రాష్ట్రపతి శ్రీ వి.వి.గిరి గారి ప్రస్తావనతో
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి
శ్రీ పి.వి. నరసింహారావు గారి ప్రస్తుతితో
ఆగస్టులో విడుదలవుతాయి
నాలుగు సంపుటాలు. సాదాప్రచురణ - రు 10/-
మేలి ప్రచురణ రు 15/-
POCKET BOOKS EMESCO
ఎమెస్కో పాకెట్ బుక్స్
ఆంధ్రప్రదేశ్ బుక్
డిస్ట్రిబ్యూటర్స్
రాష్ట్రపతి రోడ్. సికింద్రాబాద్

తినకేందుకులే అని ఊరుకొన్నాడు ప్రభాకరరావు.

మాంఛిచీర ఒకటి సెలెక్ట్ చేసి పాక్ చెయ్యమంది. దీనికి మాత్రం ప్రభాకరరావు అదిరిపడ్డాడు.

'ఒక్కనిమిషం ఇక్కడే నుంచో! నేను వెళ్ళి ప్రామిసరీనోట్లు, స్టాంపులు తెస్తాను...' అన్నాడు సీత చెవిలో!

'ఎందుకూ?' అంది సీత.

'మన ఇల్లు ఈ షాపువాడికి రాసివ్వద్దూ బిల్లు బదులుగ!'

'మీరేం బెంగపడ నవసరంలేదు. నా దగ్గరుంది డబ్బు...'

'ఎక్కడిది? పోపుల పెట్టెలో దాచుకొందా?' ఆశ్చర్యంగా అడిగాడతను.

'అవును!...'

'మనకు పోపులపెట్టెంటూ లేదుగా మరి?...'

'ప్రక్కింటివాళ్ళ పెట్లో దాచాను...'

'మాటయ్యాక చిల్లర బిల్లిచ్చేసి బయటికొచ్చారిద్దరూ.'

ఆ రాత్రి మర్నాడు చేయాల్సిన వంటకాలు గురించి మాట్లాడుకొన్నారిద్దరూ. మాట్లాడుతూండగానే పనిమనిషి తలుపు కొట్టేసింది. 'అంట్లు వెయ్యండమ్మగారూ!' అంటూ.

ఆ రాత్రే సరోజ రిజిష్టర్డ్ మొగుడు దగ్గర మర్నాడు భోజనాల విషయం కదిపింది.

'రేపు మా అక్కయ్యా వాళ్ళింట్లో విందుకి పిల్చారు!'


ఆంధ్రపత్రిక
దినపత్రిక
ఆదివారం
సారస్వతానుబంధంలో
ఇది నారీదృక్పథం
రచన
రామలక్ష్మి


## హాశ్చర్యాంకథ

'నిజంగానా?' అన్నాడతను ఖంగారుగా.

'అవును! నేనెప్పుడూ నిజమే మాట్లాడతాను...'

'అహహ...అందుక్కాదుగాని...'

'మరింకెందుకూ...'

'సరిగ్గా రేపు సాయంత్రమే మా ఫ్రెండొకడు భోజనానికి పిలిచాడు మనిద్దర్నీ...'

'బావుంది!' అంది సరోజ.

'అవును! నాకూ అలాగే అనిపిస్తోంది.'

'ఏడ్చినట్లు కూడా ఉంది...' అంది సరోజ కాసేపాగి.

'ఉండే ఉంటుంది!' అన్నాడతను.

'లేపోతే ఏమిటి? ఒక్కరాత్రి మనం ఎన్ని భోజనాలు చేయగలమని?...'

'నీ సంగతేమోగాని. నువ్వు కదలకుండా ప్రక్కనే ఉంటానంటే నాకొక్క భోజనం కూడా అక్కరలేదు...'

'ఊహూ!' అంది సరోజ అతని బుగ్గలు పిండి.

'ఇప్పుడేం చేద్దాం?' అన్నాడతను ఆలోచిస్తూ.

'ఇందులో పెద్ద ఆలోచించేందుకేముంది? మీ ఫ్రెండింటి ప్రోగ్రాం కాన్సిల్ చేసి ఇద్దరం మా అక్కా వాళ్లింటి కెళ్లటమే!'

'పోనీ మీ అక్కా వాళ్లింటి ప్రోగ్రామ్ కాన్సిల్ చేస్తే!'

'ఎట ్టిపరిస్థితుల్లోనూ అది వీలుకాదు!'

'మరి మా ఫ్రెండ్ విషయంకూడా అంతే!'

'అంతేనా?'

'అవును!'

'కాగితం పెన్నూ తెండి...'

'ఎందుకూ?'

'విడాకులకి అప్లికేషన్ రాస్తాను...'

'పెళ్లయి వారంరోజులేనా కాలేదుగదా... అప్పుడే రాస్తే ఏంబాగుంటుంది? ఎవరయినా ఏమన్నా అనుకొంటారు...'

'...మరతే నామాటే నెగ్గనీండి...'

'ఒప్పుకోను...'

'పోనీ ఓ పనీ చేద్దామా?'

'మనం కౌగలించుకొని నిద్రపోటమేనా?'

'ఛట్! మీ కెప్పుడూ అదే...మీరు మీ ఫ్రెండింటికి కెళ్ళండి. నేను మా అక్కా వాళ్ళింటి కెళ్తాను.

'తదుపరి?...'

'మీ ఫ్రెండ్‌కి సారీచెప్పి భోజనంచేసి మా అక్కావారింటికొస్తే ఇద్దరం కలిసి తిరిగి వచ్చేద్దాం...'

'తప్పదా?'

'మీరే చెప్పాలా విషయం...' అందామె.

'హు' అన్నాడతను. ఇంకేదో అందామనుకొంటూండగానే కిటికీ తలుపులు ఎవరో కొట్టిన చప్పుడయింది. తీసి చూస్తే సూర్యుడు కిరణాల్తో సహా నుంచుని ఉన్నాడు.

* * *

సీత రాసిచ్చిన పదకొండు రీళ్ళ పొడుగు లిస్ట్ తీసుకొని బజారుకి పరిగెత్తాడు ప్రభాకర్రావ్! అన్నీ రిక్షాలో వేసుకొని ఇంటికొచ్చేసరికి ఇల్లు కనిపించలేదు. ఆ వీధంతా రెండుసార్లు జాగ్రత్తగా చూసుకొంటూ వెతికినా కనిపించలేదు. పోలీస్ రిపోర్ట్ ఇద్దామని బయల్దేరబోతూంటే తక్కున కనిపించింది. కానీ అది తన ఇల్లులా లేదు. పూర్తిగా మారిపోయింది.

డోర్ కర్టెన్లు, విండో కర్టెన్లు క్రొత్తవి వేలాడుతున్నాయి. ఫ్లవర్‌వాజులు మారిపోయినవి. హాల్లో డ్రెస్సింగ్ టేబిల్ అందమయిన టేబుల్‌క్లాతూ ఇంకా అందంగా ఉంది.

'ఇదంతా ఏమిటి?' అనుకొని 'సీతా' అంటూ వంటింట్లో కెళ్ళాడు.

సీత కనిపించిందిగాని సీతలాలేదు. గంధర్వకన్య ఎవరో ప్రభాకర్రావుని ఏడిపిద్దాం అవటాని సీత వేషం వేసుకొచ్చినట్లుంది.

'మీరు సీతేనా?' అన్నాడు ప్రభాకరరావు డౌటుగా.

'మీ ఇష్టం! మీరు కాలేజీలో వెంబడి పడ్డ ఆ నల్లటమ్మాయి పేరుతో పిల్చుకొన్నా నాకేం అభ్యంతరంలేదు...' అంది సీత

'అదికాదు సీతా. నువ్వింత అందంగా...' అంటూ దగ్గరకు జరగబోయాడు.

'మీ మొగపతులతో ఇదే చావ్! వానపాములా మొఖం నువ్వూనూ — అన్న నోటితోనే— దేవత— రంభ— ఊర్వశిలా ఉన్నావనటాని పైత్యపు వాగుడు వాగుతూంటారు ... మాదగ్గరేమయినా పరకాయ ప్రవేశ విద్య ఉందనుకొన్నారా?

ఓ రోజు పాపపాంలాగానూ, మరోరోజు రంభలాగానూ కనబట్టానికి? ... ఇంకోసారిలా అవమానపరిచారం పుట్టింటికి వెళ్ళిపోతాను...' అంటూ బెదిరించింది సీత. ప్రభాకర్రావు ఖంగారుపడిపోయాడు.

ఇంకెప్పుడూ అలా అనవని బతిమాలేశాడు. ఒట్టు కూడా వేశాడు. పశ్చాత్తాపం కూడా పడదావనుకొన్నాడుగానీ బద్ధకం వేసి ఊరుకొన్నాడు.

సాయంత్రం ఏడవుతూండగానే రిక్షా దిగి ఓ పెద్దమనిషి లోపలికొచ్చేశాడు టక్ చేసుకొని, టై కట్టుకొని— అతగాణ్ణి చూసి సీత లోపలకు పరుగెత్తేసింది. ప్రభాకర్రావ్ బక్కెట్ నిండుగా నీళ్ళు పెట్టుకొనున్నాడప్పుడు.

'ఆ బక్కెట్టలా పడేయండి! మీ ఆఫీసరుగా రొచ్చేశారు...' అంది.

ప్రభాకర్రావు ఝూమ్మని నవ్వుకొంటూ బయటకు పరిగెత్తాడు.

'వీడు సీతంరాజుగాడని నా ఫ్రెండ్! అసిస్టెంట్ లెక్చరరిక్కడ — నా మిసెస్ సీత— అన్నట్టు మీ ఆవిడేది?' అన్నాడు ప్రభాకర్రావ్ ఆశ్చర్యంగా.

'తీసుకురావటం కుదర్లేదోయ్...' అన్నాడు సీతంరాజు.

'ఓరినీ...మరి విడలేకుండా నువ్వెందు కొచ్చినట్టు? గెటవుట్...' అన్నాడు ప్రభాకర్రావు.

'కొంచెం పరువుంచరా వదినగారి ముందు...' బతిమాలాడు సీతంరాజు.

'ఇంతకూ మీ ఆఫీసరుగా రొస్తారన్నారుగా...' అడిగింది సీత.

'ఆఫీసరుగారంటే నువ్వు చాలా పెద్ద ఎత్తున వంటకాలు చేస్తావ్ అని అలా చెప్పాను. అదే స్నేహితుడంటే ఏదో పేరుకు చేస్తావని...' ...

'ఏడ్చారు...' అనబోయి నాలిక్కరచుకొంది సీత.

వీళ్ళందరూ ఇలా పోరువ ఆశ్చర్యపడుతూండగానే సరోజ రిక్షా దిగి పెద్ద పాకెట్ తీసుకొని ఇంట్లో కడుగుపెట్టింది.

'హాయ్...మీరెక్కడ కొచ్చారేం' అంది సీతం రాజువంక ఆశ్చర్యంగా చూస్తూ.

'ఛట్! ఆ ప్రశ్న నేనడగాలి?' అన్నాడు సీతంరాజు.

'ఇదేదో తెలుగు సినిమాలా గుంది! నాకేం అర్థం కావట్లేదు...' అంది సీత అమృతాంజన డబ్బా తీసుకొచ్చి.

'మీరందరూ కాసేపు నోర్మూసుకొని డైనింగ్ టేబుల్ దగ్గర కూచోండి!' అన్నాడు ప్రభాకర్రావు.

అందరూ నోళ్ళు తెరుచుకొని అక్కడ కూచున్నారు.

సీతంరాజుగాడు నాకు చాలాకాలం నుంచీ ఫ్రెండ్, ఈ మధ్యనే ఈ ఊరు వచ్చాడు ఉద్యోగార్థం. వాడిస్టూడెంట్ సరోజ. ఇద్దరూ ఝూమ్మని రిజిష్టర్ మారేజ్జేసుకొన్నారు. వాడు నా ఫ్రెండన్న సంగతి సీతకూ, సరోజకూ తెలీదు... సీతను సర్ప్రైజ్ చేద్దామని సీతకు తెలీకుండా వాళ్ళిద్దర్నీ డిన్నర్‌కి పిలచాను. సీతంరాజుగాడిక్కాడా సరోజ నా మరదలు అన్న సంగతి తెలీకుండా జాగ్రత్తపడ్డాను... తరువాత తీరా చూస్తే...తీరా చూస్తే... ఏమయిందీ...నేనెక్కడదాకా వచ్చానూ?...

'ఇదిగో అమృతాంజనం'' అందించింది సీత నవ్వుతూ.

'ఎక్కడో ఏదో దెబ్బతింది నా ప్లాన్!' అన్నాడు ప్రభాకర్రావ్.

'నా దగ్గరే దెబ్బతింది: మీకు తెలీకుండా నేనూ సరోజని, మరిదిగారినీ భోజనాలకి పిల్చాను...'

'ఏడ్చినట్లుంది...' అన్నాడు ప్రభాకర్రావ్,

'అవును!' అన్నాడు సీతంరాజు.

'షురే!' అంది సరోజ!

'ముందు భోజనాలు కానివ్వండి ... తర్వాత...'

'తర్వాత మేమ్మాయింటికి వెళ్ళిపోతాం అక్కా! లేపోతే మీ మరిదిగారు ఊరుకోరు...' అంది సరోజ నవ్వుతూ!

'నామీద చెప్తావెందుకు నీ మనసులోని మాటలన్నీ...'

సీత ఓసారి ప్రభాకరం వంక చిలిపిగా చూసింది.

ప్రభాకరం పూర్తిగా అయిపోయాడు.


సరసమైన ధరకి వస్త్రాలు?



ట్విన్ టస్కర్
డ్రిల్‌లు·పాప్లిన్‌లు·గాబర్డీన్‌లు
టస్సూర్‌లు మొదలైనవి
మధుర మిల్స్
మధురై, దక్షిణ ఇండియా
Bensons-1841 A-TEL

బేబిటోన్
గ్రైప్ మిక్శ్చర్




అతన్ని ముద్దుగా నవ్వించండి!
పంటిపేసి యేడాదే. ఇంతలోనే ఆరు పళ్ళు వచ్చేశాయి. ఎంతో సరదాగా వున్నాడు.
ఆరోగ్య సూచకమైన ఆకలి గాఢ నిద్రపోతాడు,
కాని కడుపునొప్పి?
అది తగ్గటం ఎంతో సేపు కాదులెండి.
బేబిటోన్ గ్రైప్ మిక్శ్చర్‌ను ధన్యవాదాలు
స్టాకిస్టు: ABC వారి ఉత్పత్తి
అమర్‌సౌధ పోస్టు బాక్సు 518, మద్రాసు-1
పోస్టు బాక్సు 16460 బొంబాయి-16